# ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి కృషి

హైదరాబాద్ సిటీ, మార్చి18 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ కులాల, తెగలకు చెందిన విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందేలా కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం జేఎన్టీయూకు వచ్చిన ఆయన వర్సిటీలోని ఆయా సామాజిక వర్గాలకు చెందిన ఆచార్యులతో, యూనివర్సిటీ ఉన్నతాధికారులతో వేర్వేరుగా సమావేశమై వివిధ కోర్సుల అడ్మిషన్లలో, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో రిజర్వేషన్ అమలుపై సమీక్షించారు. అనంతరం జేఎన్టీయూ వైస్‌చాన్స్‌లర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బహుళజాతి సంస్థల్లో ప్లేస్‌మెంట్స్ పొందాలంటే ఇంగ్లిష్ ప్రొఫిషియెన్సీ ఎంతో అవసరమన్నారు. వర్సిటీ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధితో పాటు భాషా ప్రావీణ్యత, పరిశ్రమలలో అవకాశాలు మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు, జేఎన్టీయూ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టు వెంటనే భర్తీ చేయాలని మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌కు జేఎన్‌టీయూ హెచ్ విద్యార్థులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ యూనివర్సిటీలో చదువుకుంటు న్న విద్యార్థులు ఫెలోషిప్, స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ త్వరగా విడుదల చేయాలని అన్నారు. యూనివర్సిటీలో నిర్మిస్తున్న ఎస్టీ హాస్టల్ తొందరగా పూర్తి చేయాలి అని, పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి అని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు లకావత్ భాను ప్రకాష్ నాయక్, ఆకాశ్ నాయక్, సన్నీ ఇమ్మన్యుయల్, సురేష్, సాయి కిరణ్, భాను, ప్రేమ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి



జేఎన్టీయూహెచ్ వర్సిటీలో జరిగిన సమావేశంలో వైస్ చాన్సలర్ కిషన్‌కుమార్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 18: ఎస్సీ ఎస్టీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం జేఎన్టీయూహెచ్ వర్సిటీలో సేవా సంబంధిత విషయాలు అండ్ రిజర్వేషన్ నియమావళి (ఆర్ఓఆర్) పై నిర్వహించిన సమీక్షాసమావేశానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు, వర్సిటీ అధికారులు, ఎస్సీ, ఎస్టీ టీచింగ్, నాన్ టీచింగ్ సభ్యులు పాల్గొన్నారు. వర్సిటీ వైస్ చాన్సలర్‌మాట్లాడుతూ... వర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశాలలో, ఫ్యాకల్టీ నియామకారులో రిజర్వేషన్ విధానాలను అనుసరిస్తున్నామని, వర్సిటీలో అంబేద్కర్ జయంతి, సావిత్రిబాయి పూలే లాంటి మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలని, వారి నైపుణ్య అభివృద్ధికి జగిత్యాల, మంథని కళాశాలలను మోడల్ ఇన్‌స్టిట్యూట్ లుగా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు జేఎన్టీయూహెచ్ విద్యార్థులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీ విద్యార్థుల ఫెలోషిప్, పెండింగ్ ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఎస్టీ హాస్టల్ పూర్తి చేయాలని పోటీ పరీక్షల కోసం కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు లకావత్ భాను ప్రకాశ్, ఆకాశ్ నాయక్, సన్నీ, ఇమ్మానియేల్, సురేశ్, సాయికిరణ్, భాను, ప్రేమ్, సాయికుమార్ పాల్గొన్నారు.